# మోసాల కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- 60 ఏళ్లు ఆ పార్టీతో అరిగోసపడ్డం
- బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలి
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు



కోతులబాద్‌లో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



తిరుమలగిరిలో బోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 26: ఆరు దశాబ్దాల పాలనలో దేశాన్ని, తెలంగాణను అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాల్నా.. లేక 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాల్నా.. ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఆదివారం మండలంలోని కోతులబాద్, అయ్యంగారిపల్లి, తిరుమలగిరి, ముత్తారం, తొర్రూరు(జే), రాఘవపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి ఆయా గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లతో నీరాజనం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మోసాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తామని టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 10 హెచ్‌పీ మోటార్లు రైతాంగానికి ఎవరు కొనిస్తరని ఆయన ప్రశ్నించారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాల్నా.. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించుకోవాలన్నారు. రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలని ఆయన కోరారు. 40 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. కొత్తగా అమెరికా నుంచి వచ్చిన వారికి ప్రజల కష్ట సుఖాలు ఏం తెలుసని ప్రశ్నించారు. నియోజక వర్గ ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉన్నానని, కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవ చేశానని గుర్తు చేశారు. సొంత డబ్బులతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లు ఇప్పించానని తెలిపారు. తాను మళ్లీ గెలిచాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానన్నారు. గ్రామాల్లో కోతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, ప్రజల ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి కోరారు.

**ఎర్రబెల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మొద్దని కోరారు. 15 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎర్రబెల్లిని మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, యూత్ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి వినయ్‌రావు, సర్పంచ్‌లు గాదరి యాదమ్మ సోమన్న, ముస్కు రజిత కర్ణాకర్, కల్వల భాస్కర్‌రెడ్డి, నాయిని మల్లారెడ్డి, ఎంపీటీసీలు కోడిశాల యాదగిరి, మడిపెల్లి కౌసల్య సోమయ్య, మడిపెల్లి వేణు, ఉప సర్పంచ్ బక్క నాగరాజు, పసులాది సోమనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు దామెర సోమన్న, కూటికంటి పరశురాములు, రామిరెడ్డి, ఈర్ల రాజు, నల్ల రమేశ్, పెంతల కుమారస్వామి, చింతకింది ఉపేందర్, మాజీ సర్పంచ్ కూటికంటి రాజు శ్రీలత, కూటికంటి నరేశ్, కొడగాని సుధాకర్, పులి ప్రభాకర్, గొటుకుల సోమనాథం, లొంక మల్లేశం, పసులాది శంకర్, కడుదుల సంపత్, పొన్నాల భాస్కర్‌రెడ్డి, రేగుల నర్సయ్య, మారం యశ్వంత్, చెంచు కర్ణాకర్, రాగం కొమురెల్లి, ప్రతాప్ పాల్గొన్నారు.



ధర్మారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

# ప్రజలను పలకరిస్తూ.. ఓట్లను అభ్యర్థిస్తూ..

- గీసుగొండ మండలంలో చల్లా విస్తృత ప్రచారం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదు..
- ఆ పార్టీవి వారెంటీ లేని హామీలు..
- ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుగొండ, నవంబర్ 26 : కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందని పరకాల అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 15,16వ డివిజన్‌లోని ధర్మారం, రెడ్డిపాలెం, గోపాల్‌రెడ్డి నగర్, మొగిలిచెర్ల గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే స్థానికులతో ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 50 ఏండ్లు కరెంటు రాక కష్టాలు పడ్డామని గుర్తు చేశారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఎలా ఇవ్వగలిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజలకు మంచి చేయాలనే ఆశయంతో ఉన్న బీఆర్ఎస్‌పు ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మితే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆనాడు లో వోల్టేజీతో మోటర్లు, టాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో వలస పక్షుల్లాగా పరకాలకు వచ్చిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికయ్యాక ఇక్కడ కనిపించరని చెప్పారు. గతంలో పరకాల ఎలా ఉండేదో ఇక్కడ పోటీచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు తెలియదా? వారు అభివృద్ధి గురించి మాట్లాడటంం సిగ్గుచేటన్నారు. మొగిలిచెర్ల, గొర్రెకుంట, ధర్మారం గ్రామాల్లో రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడ్డారని, ఇప్పుడు ఇక్కడ అద్దంలాంటి రోడ్లు వేయించానని పేర్కొన్నారు. పరకాలలో జరిగిన అభివృద్ధిపై ఇక్కడ పోటీ చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ప్రజలను అడిగి తెలుసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మటం మానేశారని చెప్పారు. ప్రజలను మోసం చేసి కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కరెంటు ఇవ్వలేక రైతులను రోడ్ల మీద పడేసిందన్నారు. పరకాలను మరింతా అభివృద్ధి చేసుకుందామని తనను మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషాశివకుమార్, ఆకులపల్లి మనోహర్, గద్దె బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోదాసి చిన్న, గోలి రాజయ్య, వీరేశం, పిట్ల రాజు, కొమ్ముల కిశోర్‌కుమార్, గజ్జి రాజు, నాగరాజు, కర్ణాకర్, నవీణ్, ఉజ్వల్‌కుమార్, శ్రవణ్‌కుమార్, కిశోర్, రఘు, సతీశ్, చింతం రాజు, సాంబయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటా..
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు
- మద్దతు తెలిపిన 37 బీసీ కులాలు

హనుమకొండ, నవంబర్ 26 : ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియా గార్డెన్‌లో నిర్వహించిన బీసీ కులాల ఆత్మీ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. బీసీలు అంతా కలిసి మరో బీసీ బిడ్డకు మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. 37 కులాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. బీసీల నాయకత్వంలో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన వ్యక్తి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీసీలకు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని అన్నారు. కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునేందుకు వినయ్ భాస్కర్ ఉన్నాడని, సమస్యలు విని పరిష్కరిస్తాడని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్ రాజు, నాయకులు కోరబోయిన సాంబయ్య, జనార్దన్ పటేల్, రాజేశ్, వేణుమాధవ్, లింగమూర్తి, ప్రశాంత్, రవీందర్, రామ్మూర్తి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజు, లక్ష్మీ ప్రసాద్, రవి, అనిల్ పాల్గొన్నారు.

**కుల సంఘాలకు ప్రాధాన్యం..**

కుల సంఘాలకు ప్రాధాన్యం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని దాస్యం అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాయంలో ఖత్రి మిత్రమండలి, ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో టంకు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో తనకు ఖత్రి మిత్రమండలి మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. ఖత్రి మిత్రమండలి సభ్యుల సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించానన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సంక్షేమ పథకాల్లో కూడా ప్రాధాన్యమిస్తానని చెప్పారు. రాబోయే రోజుల్లో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం స్థలం, నిధులను కూడా కేటాయిస్తానని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఓటింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వినయ్ భాస్కర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శిరీష్, నీలం సుహాస్, ప్రశాంత్, సురేశ్, సాయినాథ్, విశ్వనాథ్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్

## రుద్రేశ్వరుడికి 'లక్ష బిల్వార్చన'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 26 : చారిత్రక వేయిస్తంభాల ఆలయంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రుద్రేశ్వరుడికి రుద్రాభిషేకాలు అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భక్తుడు గుజ్జ సంపత్‌రావు-సౌమ్య దంపతులు మారేడు దళాలతో 'లక్ష బిల్వార్చన' నిర్వహించారు. అనంతరం దేవతావృక్షాలు సన్నిధిలో 5వేల మంది భక్తులకు కార్తీక సమారాధన అన్నదానం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ఆదివారం సెలవు కావడంతో ఇతర రాష్ట్రాల భక్తులు దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈవో వెంకటయ్య తెలిపారు. వైదిక కార్యక్రమాలను ఆలయ పూజారులు సందీప్‌శర్మ, మణికంఠశర్మ, ప్రణవ్ నిర్వహించారు.



రుద్రేశ్వరుడికి లక్ష బిల్వార్చన చేస్తున్న పూజారులు

